# యూదా నాయకుల ప్రతిక్రియ

## (The Reaction of the Jewish Leaders)

**అపొ. కార్య. 4 అధ్యాయము**

దేవుడు, యేసుక్రీస్తు, పరిశుద్ధాత్మ, అపొస్తలులు: యోహాను, పేతురు, రక్షింపబడిన వారు, సంఘము; యూదులు: మహాసభ, ప్రధానయాకుని కుటుంబము, ధర్మశాస్త్రోప దేశకులు, సద్దూకయ్యులు. ఇతరులు: హేరోదు, పిలాతు, అన్యులు.

దృశ్యము-1. 4:1-4. మృతుల పునురుత్థానపు సిద్ధాంతమును గూర్చి సద్దూకయ్యులు, ఇతరులు కలవరపరచబడిరి. లూకా 20:27 చూడుము.

ఎ. కుంటివానిని స్వస్థపరచిన పేతురు యోహానులు ప్రజలకు బోధించుచుండగ వారు చెఱసాలలో వేయబడిరి. యేసు అపొస్తలులకు ఆదేశించిన రీతిగా యూదులకు సువార్త ప్రకటన కొనసాగించు దేవుని కార్యక్రమము.

బి. రక్షణ పొందిన వారితో మరొక రెండువేల మందిని "ప్రభువు చేర్చెను." అపొ. కార్య. 2:47, "రక్షణ పొందిన" వారి సంఖ్య ఐదువేలైనది. రక్షణ పొందిన వీరిని లూకా, సంఘమని గుర్తించెను. 5:11

దృశ్యము-2. 4:5-12. యూదా నాయకులకు "ఇది ప్రజల ఆధీనములోనున్న సమస్యయని" అర్థమైనది. కాని దానిని ఎలా పరిష్కరించ వలెనో వారికి తెలియలేదు.

ఎ. పేతురు, యోహానులు యూదా నాయకుల ఆచరాధిపత్యమును బట్టి ప్రజలందరి ఎదుటికి పిలువబడిరి. వారి మొదటి ప్రశ్న "మీరు ఏ బలము చేత ఏ నామమును బట్టి దీనిని చేసితిరి?" 4:7

బి. పరిశుద్ధాత్మ పేతురుకు సరైన జవాబు అందించెను. లూకా 12:11 చూడుము. అది నజరేయుడైన యేసుక్రీస్తను నామము. ఈ 40 యేండ్ల కుంటివానిని స్వస్థపరచగల శక్తి పేతురు యోహానులకు గలిలయుడైన ఆ యేసుక్రీస్తు నామముపై యున్న విశ్వాసమే కారణము. కూడియున్న ఆ యూదా నాయకులే ఆ యేసుని చంపమని పొంతి పిలాతును బలవంతము చేసిన యూదులు. అది జరిగి ఎంతో కాలము గడువ లేదు.

సి. ఈ నాయకులు మారుమనస్సు పొందగలుగునట్లు పేతురు రెండు విషయ ములు చెప్పెను.

1) మొదటిది, ఇల్లు కట్టువారు తృణీకరించిన రాయి ఆయన. ఇప్పుడు యెరూషలేములో వున్న క్రీస్తు సంఘములోని ఐదువేల మంది సభ్యులకు మూలకు తలరాయి ఆయనే.

   యేసుక్రీస్తును సిలువవేసి చంపటానికి కొంచెం ముందు కీర్తనలు 118:22 వచనమును లూకా 20:17లో అదే ఇశ్రాయేలు నాయకులకు యేసు చెప్పెను. అప్పుడు పరిష్కరింపవలెననుకొనిన అదే సమస్యను ఈనాడు ఇక్కడ ప్రధాన యాజకులు ఎదుర్కొనుచున్నారు. యూదా నాయకులు తమ పదవికొరకు, డబ్బుకొరకు ప్రజలను తమ స్వాధీనములో ఉంచు కొన ప్రయత్నించుచున్నారు. (కాబట్టి ఈ లోకములో యిప్పుడు ఇది కొత్తదేమి కాదు కదా?)

2) రెండవది, "ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణపొందలేరు" 4:12. మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందిన విశ్వాసులలో పరిశుద్ధాత్ముడు పరిశుద్ధపరచబడే కార్యక్రమము కొనసాగించును. అపొ. కార్యా. 2:38,39, 1 పేతురు 1:2 చూడుము.

దృశ్యము-3. 4:13-22. వారి పాపముల విషయమై మారుమనస్సు తప్ప మహాసభకు సాధ్యమైన రెండు మార్గములు కలవు.

ఎ. ఒకటి, జరిగిన అద్భుతమును ఒప్పుకొనక పోవచ్చు. అయినను ఆ మనుష్యుడు పేతురు, యోహానులతో అక్కడ నిలువబడి వున్నాడు మరియు ప్రజలందరు కుంటివానికి ఏమి జరిగినదో ఎరుగుదురు.

బి. రెండు, అపొస్తలులను ఊరుకుండుమని భయపెట్టుట వారి అవకాశమై యున్నది. వారి యుక్తియందు వారికి నిరీక్షణలేదు, ఎందుకంటె, యేసుతో ఉన్న పామరులైన జాలరులు ధైర్యముగా నిలువబడి భయము లేకుండా మాటలాడుట వారు చూచిరి.

సి. పేతురు యోహానుల స్పందన. "దేవుని మాట వినుట కంటే మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి, మేము కన్నవాటిని విన్న వాటిని చెప్పకయుండలేమని వారికి ఉత్తరమిచ్చిరి" 4:19, 20. మహాసభ వారు వీరిని గట్టిగా బెదిరించి వదిలిపెట్టిరి. ఇది ఎక్కువ కాలము కొనసాగ లేదు. కాని ఐదవ అధ్యాయములో మరల వీరిని పట్టుకొనుట చూతుము.

దృశ్యము-4. 4:23-31. ప్రధాన యాజకులు మరియు పెద్దలు పేతురు యోహాను లను ఏమి చేసిరో చెప్పుటకు తమ సొంత ప్రజలైన సంఘము యొద్దకు వెళ్లిరి.

ఎ. యేసు మరణించిన ఆ చీకటి దినములలో ఆరంభమైన కథను దేవునికి చెప్పుటకు ప్రార్థన కూటమును వారు ఏర్పాటుచేసిరి. దేవుడు ఆ కథలో ఉన్నాడు. పూర్వము దావీదు ద్వారా పరిశుద్ధాత్మ పలికిన "అన్యులు ఏల అల్లరి చేసిరి?" అను మాటలను దేవునికి జ్ఞాపకము చేసిరి.

బి. యేసు నామమున మరెక్కువ అద్భుతము చేయశక్తి నీయమని ప్రార్థించిరి. ఎందుకంటే వారు మరింత ధైర్యముగా వాక్యము బోధించగలుగుతారు.

సి. దేవుడు తన సన్నిధి వారితో వున్నదని తెలుపుటకు వారు కూడియున్నచోటును కంపింపచేసెను. వారందరిని పరిశుద్ధాత్మతో నింపెను.

దృశ్యము-5. 4:32-37. "విశ్వసించిన వారందరును ఏక హృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి." అపొస్తలులు యేసు పునరుత్థానమును గూర్చి శక్తివంతముగా ప్రకటించిరి మరియు సంఘము యెరుషలేములో కూడియుండునట్లు ప్రతి ఒక్కరి భౌతిక అవసరములను తీర్చుచుండిరి. లూకా బర్నబాను పరిచయము చేసెను.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. యూదా నాయకులపై సద్దూకయ్యులకున్న కక్షను గొప్పగా ఆటంకపరిచిన పేతురు మరియు యోహానులు ప్రకటించినది ఏమైయుండెను?
2. ఇంకా యెరూషలేములో ఉండియున్న ప్రజల కొరకు సువార్తకూడికలో మాట్లాడేలా యేసు ఏర్పాటు చేసిన ఉపదేశకులను యూదా నాయకులు ఏమి చేసిరి?
3. సంఖ్యాపరమైన లెక్కను బట్టి, ఈ సువార్తీకరణ పరిచర్య ఎంత మేరకు విజయ వంతమైనదిగా ఉండెను?
4. పేతురును మరియు యోహానును నాయకులు అడిగిన మొదటి ప్రశ్న ఏమైయుండెను?
5. యేసు సిలువవేయబడి ఎంతో కాలము గడవలేదు గనుక, వీరిలో కొంతమంది యూదులు గతంలో ఏమిచేసిరి?
6. యేసు ఇదే యూదా నాయకులకు ఈ లేఖనమును చెప్పెను, బహుశా ఇది ఈ సువార్త కూడికకు అనేక నెలల ముందు కాకపోవచ్చు. ఆయన వారికి తెలియ జేయాలనుకున్న వర్తమానము ఏమైయుండెను?
7. పరిపాలకులు మరియు ప్రపంచమంతా మారుమనస్సులోనికి వచ్చేలా పేతురు ఈ పరిపాలకులకు చెప్పిన మాట ఏమిటి?
8. ఈ యూదా నాయకుల బృందము క్రైస్తవ విశ్వాసమును గూర్చి పట్టించుకొనలేదు గనుక, వారి ఆసక్తి దేని గూర్చినదైయుండవచ్చు?
9. ఈ అపొస్తలులను గూర్చి నాయకులను కలవరపెట్టింది ఏమిటి?
10. "మండుచున్న అపొస్తలులను సద్దణచుటకు" నాయకులు వాడిన విధానము ఏమిటి?
11. సభను భంగపరచి, అప్పటినుండి ధైర్యము గల ఉపదేశకులందరి కొరకు ముందుగా స్థాపించబడిన పేతురు మరియు యోహానుల మాట ఏమైయుండెను?
12. వారి విడుదల తరువాత ప్రధాన యాజకులను మరియు పెద్దలను ఎదర్కొన్నప్పుడు పేతురు యోహానులు కొంతమంది సంఘ సభ్యులను సమకూర్చిరి. వారి కథ ఒక ప్రార్థన సమయమును ప్రేరేపించినది. నేడు ఒక ప్రార్థనా కూడికలో "కొంత మంది తలలనైనా" త్రిప్పగలిగేలా వారు దేవునికి చేసిన ప్రార్థనలో ఏమి ఉండెను?
13. దేవుడు వారి ప్రార్థనను ఆలకించాడని వారు తెలుసుకునేలా ఆయన ఏమి చేసాడు? దేవుడు సంఘ సభ్యులకిచ్చిన దానిని వారు ఎలా ఉపయోగించారు?
14. ఒకరిపట్ల ఒకరికి ఉన్న సంఘ సభ్యుల ఆసక్తి అనేది పేతురు ప్రకటించిన దానిలో వారు విశ్వాసము కలిగియుండుటను ఎలా స్థిరపరుస్తుంది?